పట్టణాల పారిశుధ్యంలో మార్పు దిశగా చర్యలు

కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

మామిళ్లగూడెం, సెప్టెంబర్ 25: పట్టణాల పారిశుధ్యంలో స్పష్టమైన మార్పు దిశగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. 'మున్సిపాలిటీల అభివృద్ధి, పరిపాలనలో ప్రాధాన్యాలు, పారిశుధ్య నిర్వహణ'లపై అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజతో కలిసి కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడారు. పట్టణాల్లో పారిశుధ్య పనుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. ప్రజలు ఆశించిన స్థాయిలో పనులు జరగాలని అన్నారు. ప్రస్తుతం చేపడుతున్న పారిశుధ్య పనులు ఆస్థాయిలో ఫలితాలను ఇవ్వడం లేదని అన్నారు. మున్సిపల్ కమిషనర్లు రవిబాబు, అహ్మద్‌షఫీ ఉల్లా, వేణు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

ఈవీఎం గోదాము వద్ద పటిష్ట నిఘా ఉంచాలి

ఐడీవోసీలో ఉన్న ఈవీఎం గోదాము వద్ద పటిష్ట నిఘాతో భద్రతా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అధికారులకు సూచించారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎం గోదామును బుధవారం ఆయన తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము సీళ్లు, అగ్నిమాపక పరికరాలు, సీసీ కెమెరాల పనితీరు వంటివి పరిశీలించారు. అదనపు కలెక్టర్ మధుసూదన్‌నాయక్, కలెక్టరేట్ ఎన్నికల డీటీ అన్సారీ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ జయంతి ఘనంగా నిర్వహించాలి

వీరనారి చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ బుధవారం ఓ ప్రకటనలో సూచించారు. ప్రజలు అధికారులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు. గురువారం ఉదయం 9 గంటలకు పాత కలెక్టరేట్ ఎదురుగా ఉన్న వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాల అలంకరణ చేయనున్నట్లు చెప్పారు.

అభివృద్ధి పనులకు సహకరించాలి

భూ సేకరణ చేసి చేపడుతున్న అభివృద్ధి పనులకు ప్రజలు సహకరించాలని కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ కోరారు. జాతీయ రహదారి ప్రాజెక్టులో భుములు కొల్పోతున్న రైతులతో స్థానిక కలెక్టరేట్‌లో బుధవారం నిర్వహించిన సమన్వయ సమావేశంలో ఆయన మాట్లాడారు. భూ సేకరణకు అవార్డు పాస్ చేశామని, మెరుగైన ప్రత్యామ్నాయ పరిహారం అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రహదారి పూర్తి అయితే పక్కన ఉన్న భూములకు మంచి డిమాండ్ వస్తుందని తెలిపారు. చింతకాని మండలం కొదుమూరు, బస్వాపురం, కొణిజర్ల మండలం మునగాల, గోపతి, వైరా మండలం సిరిపురం, సోమవరం, పెనుబల్లి మండలం చింతగూడెం గ్రామాల్లో చేసే భూ యజమానులతో నష్ట పరిహారంపై చర్చించారు.

మహిళా శక్తి యూనిట్లతో ఆర్థికాభివృద్ధి

డీఆర్‌డీవో సన్యాసయ్య

కూసుమంచి, సెప్టెంబర్ 25 : మహిళలు ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు మహిళా శక్తి యూనిట్లు ఎంతగానో ఉపయోగపడతాయని డీఆర్‌డీఓ సన్యాసయ్య అన్నారు. బుధవారం జుర్ఖుల్‌రావుపేట గ్రామంలో 20 మండలాల సీఆర్‌పీలతో కలిసి ఫ్రాల్టీ మదర్‌ఫామ్‌ను పరిశీలించి శిక్షణ ఇచ్చారు. ఈ యూనిల్‌లో చేపల పెంపకం, డెయిరీ ఫాం, చేపపిల్లల పెంపకం, పశువుల పెంపకం వంటి వాటిని ఏర్పాటు చేసిన బారు నాగేశ్వరరావు, రాణి దంపతులను అభినందించారు. కార్యక్రమంలో అదనపు డీఆర్‌డీవో నజీరుద్దీన్, డీపీఎంలు శ్రీను, పద్మ, దుర్గయ్య, రేవతి, శ్రీనివాసరెడ్డి, ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీవో సత్యవర్ధన్ రాజు, సీసీలు పాల్గొన్నారు.

జుర్ఖుల్‌రావుపేటలో ఏకరూప దుస్తులు అందిస్తున్న డీఆర్‌డీవో సన్యాసయ్య

ప్రభుత్వ పాఠశాలల్లో నాణ్యమైన విద్య

ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతోపాటు, నాణ్యమైన విద్య లభిస్తుందని, విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, దుస్తులు, నోట్ పుస్తకాలతోపాటు మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారని డీఆర్‌డీవో సన్యాసయ్య అన్నారు. జుర్ఖుల్‌రావుపేటలో బుధవారం పాఠశాల విద్యార్థులకు ప్రభుత్వం రెండోవిడత ఏకరూప దుస్తులను అందించారు. పౌష్టికాహారంగా మధ్యాహ్న భోజనాన్ని అందిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడీవో వేణుగోపాల్‌రెడ్డి, ఏపీఎం సత్యవర్ధన్‌రాజు, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రాజీవ్ గృహకల్పలో మీసేవా కేంద్రం ప్రారంభం

ఖమ్మంరూరల్, సెప్టెంబర్ 25 : వరద బాధితుల సౌకర్యార్థం పొన్నెకల్ గ్రామంలోని రాజీవ్ గృహకల్పలో ప్రత్యేక మీ సేవా కేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ పీ.రాంప్రసాద్, ఎంపీడీవో ఎస్.కుమార్ తెలిపారు. బుధవారం వారు రాజీవ్ గృహకల్పలో ఏర్పాటు చేసిన మీ సేవా కేంద్రాన్ని ప్రారంభించి దరఖాస్తులను స్వీకరించారు. అనంతరం ఎంపీవో రాజారావు ఆధ్వర్యంలో సమీప కాలనీలను శుభ్రం చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆదేశాల మేరకు ప్రత్యేకంగా మీసేవా కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. వరద బాధితులు తమ ధ్రువీకరణ పత్రాల కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఆర్ఐలు ప్రసాద్, క్రాంతికుమార్, ఎంపీవో రాజారావు పాల్గొన్నారు.

మీ సేవా కేంద్రాన్ని ప్రారంభిస్తున్న తహసీల్దార్ రాంప్రసాద్

మెనూ ప్రకారం మధ్యాహ్న భోజనం అందించాలి

జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత

చింతకాని, సెప్టెంబర్ 25 : పదిలో మెరుగైన ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత అన్నారు. బుధవారం చింతకాని ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. సన్నబియ్యంతో భోజనం, వారానికి మూడు గుడ్లు, ఉచిత పాఠ్యపుస్తకాలు, దుస్తులు ప్రభుత్వం ద్వారా అందుతున్నాయని, విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామంలో పారిశుధ్య కార్యక్రమాలను పరిశీలించి కార్యదర్శికి పలు సూచనలు చేశారు. డీఎల్‌పీవో రాంబాబు, కాంప్లెక్స్ హెచ్ఎం భాగవతుల వెంకటేశ్వరశర్మ, ఉపాధ్యాయులు, సీఆర్పీలు పాల్గొన్నారు.

చింతకానిలో మధ్యాహ్న భోజనం చేస్తున్న డీపీవో ఆశాలత

సమాజం స్వచ్ఛంగా ఉండాలి : జడ్జి కార్తీక్‌రెడ్డి

మధిర, సెప్టెంబర్ 25 : సమాజం స్వచ్ఛంగా ఉండాలని మధిర కోర్టు ప్రధాన న్యాయమూర్తి కార్తీక్‌రెడ్డి అన్నారు. స్వచ్ఛభారత్ పక్షోత్సవాల్లో భాగంగా బుధవారం మధిర కోర్టు ఆవరణలో స్వచ్ఛతాహీ సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. భారత్ కల సాకారం కావాలంటే సమాజంతోపాటు, ప్రతివ్యక్తి మనసు కూడా స్వచ్ఛంగా ఉండాలన్నారు. హ్యూమన్‌రైట్స్ సభ్యులు కోట వెంకట్, కన్నెపోగు వెంకటేశ్వర్లుతో కలిసి కోర్టు ఆవరణలో ఉన్న చెత్త, ప్లాస్టిక్ కవర్లను తొలగించారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ షఫీఉల్లా, కోర్టు సిబ్బంది, పీఎల్‌వీ సభ్యులు పాల్గొన్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి : ఎమ్మెల్యే రాగమయి

సత్తుపల్లి, సెప్టెంబర్ 25 : అందివచ్చిన అవకాశాలతో మహిళలందరూ ఆర్థికంగా ఎదగాలని ఎమ్మెల్యే మట్టా రాగమయి అన్నారు. హోప్ మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో పట్టణంలోని వందమంది పేద కుటుంబాలకు వంద కుట్టుమిషన్లు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళలు ఇంటి వద్దనే ఉంటూ కుట్టుమిషన్లతో ఆర్థికంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో మట్టా దయానంద్, తోట సుజల రాణి, ఆనంద్, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌కు రూ.25 లక్షలు అందించిన 'శ్రీచైతన్య'

ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25: వరద బాధితుల సహాయార్థం తెలంగాణ శ్రీచైతన్య విద్యాసంస్థల నుంచి రూ.25 లక్షలను సీఎం రిలీఫ్ ఫండ్‌కు అందజేశారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్‌రెడ్డిని బుధవారం కలిసిన విద్యా సంస్థ చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్.. సదరు చెక్కును సీఎంకు అందించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకుడు తుమ్మల యుగంధర్, డైరెక్టర్లు మల్లెంపాటి శ్రీవిద్య, రవితేజ్, డీజీఎం చేతన్ మాధుర్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్‌రెడ్డికి చెక్కు అందిస్తున్న శ్రీచైతన్య విద్యాసంస్థల చైర్మన్ శ్రీధర్

జిల్లా టీటీ జట్టు ఎంపిక

ఖమ్మం సిటీ, సెప్టెంబర్ 25: జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఖమ్మం పటేల్ స్టేడియంలో అండర్-19 టేబుల్ టెన్నిస్ పోటీలు నిర్వహించారు. ఉమ్మడి జిల్లా నుంచి దాదాపు 40 మంది బాలబాలికలు హాజరై తలపడ్డారు. ఆయా పోటీల్లో పలు ప్రైవేట్ పాఠశాలలకు చెందిన పరిటాల జ్వలిత్, ఎస్‌కే ఫజల్, చార్విక్, మోహిత్ కృష్ణ, సోడియం రాధాకృష్ణ సాయి, ఉజ్వల్ బాల, ఎలప్రోలు తరుణ్ హరి విజేతలుగా నిలిచారు. వారిని జిల్లా యువజన క్రీడల అధికారి టీ సునీల్‌రెడ్డి అభినందించారు. పోటీలను టేబుల్ టెన్నిస్ జిల్లా కోచ్ ఓలేటి సాంబమూర్తి, అసోసియేషన్ ప్రెసిడెంట్ బాలసాని విజయ్, కోశాధికారి పరిటాల చలపతి, ముజాహర్, జీ రామారావు, పరిటాల శ్రీలక్ష్మి, ఇలప్రోలు లాలయ్య, గద్దల రామారావు పర్యవేక్షించారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో
చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో
ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల
ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

మురుగునీటి శుద్ధి కేంద్రం ఏర్పాటుకు స్థల పరిశీలన

ఖమ్మం, సెప్టెంబర్ 25: మురుగు నీటి శుద్ధి కేంద్రం ఏర్పాటు కోసం కేఎంసీ కమిషనర్, అసిస్టెంట్ కమిషనర్, ఎస్ఈ, టీపీవో సిబ్బంది, ఇంజినీరింగ్ సిబ్బంది కలిసి దంసలాపురంలో అనువైన ప్రదేశాలను పరిశీలించారు. ఈ మేరకు దంసలాపురం ప్రాంతంలో బుధవారం పర్యటించిన అధికారులు అక్కడి చెరువు పక్కన ఉన్న స్థలాన్ని కూడా పరిశీలించారు. అనంతరం ముస్తఫానగర్, శ్రీనివాస్‌నగర్‌లోని డివైడర్లను పరిశీలించి డివైడర్లలో మొక్కలు లేకుండా గ్యాప్‌లు ఉన్న దగ్గర మొక్కలు నాటించాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే, ఖానాపురంలో నిర్మిస్తున్న వెజ్ అండ్ నాన్‌వెజ్ మార్కెట్ పక్కన ఉన్న ఖాళీ స్థలాన్ని కూడా పరిశీలించారు.

స్థల పరిశీలన చేస్తున్న కమిషనర్, అధికారులు

'వీరన్నపై కేసును ఎత్తివేయాలి'

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 : బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు బాషబోయిన వీరన్నపై కాంగ్రెస్ నాయకుల వత్తిడి మేరకు పోలీసులు అక్రమంగా కేసులు పెట్టి జైలుకు పంపడంపై ఆ పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తి వ్యక్తమవుతున్నది. ఈ నెల 19వ తేదీన గణేశ్ నిమజ్జనం సందర్భంగా జల్లేపల్లిలో జరిగిన చిన్నపాటి గొడవలను ఆసరాగా తీసుకొని గొడవలకు ఎలాంటి సంబంధం లేని వీరన్నను ఇరికించడంపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. జల్లేపల్లిలో భార్య శైలజ సర్పంచ్‌గా, వీరన్న ఉపసర్పంచ్‌గా పనిచేస్తూ గ్రామాభివృద్ధికి ఎంతో కృషిచేసినట్లు గ్రామస్తులు చెబుతున్నారు. వీరన్న రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక కాంగ్రెస్ పార్టీ నాయకులు తప్పుడు కేసులు బాయించినట్లు పార్టీ మండల నాయకులు చావా వేణు, చామకూరి రాజు, ఆర్మి రవి, కొప్పుల ఉపేందర్ పేర్కొన్నారు. వీరన్నపై అక్రమ కేసు బనాయించడంపై పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావును కలిసి విన్నవించనున్నట్లు ఆర్మి రవి తెలిపారు. ఈ నెల 27వ తేదీన హైదరాబాద్‌లో మండల పార్టీ బృందం వారిని కలిసి వివరించనున్నట్లు పేర్కొన్నారు.

నిత్యావసర సరుకుల పంపిణీ

ఖమ్మం/ ఖమ్మం ఎడ్యుకేషన్, సెప్టెంబర్ 25: వరదల సమయం నుంచి ఇబ్బందులు పడుతున్న కస్నాతండాలోని పలు కుటుంబాల వారికి ఖమ్మం ఎస్‌బీఐటీ విద్యా సంస్థల ఆధ్వర్యంలో బుధవారం నిత్యావసర సరుకులను పంపిణీ చేశారు. మొత్తం 300 కుటుంబాల వారికి ఎన్ఆర్ఐ సేవా సంస్థ సహకారంతో వీటిని సమకూర్చారు. ఎస్‌బీఐటీ చైర్మన్ గుండాల కృష్ణ, అధ్యాపకులు పాల్గొన్నారు.

నిర్మాణ్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో..

నిర్మాణ్ ఆర్గనైజేషన్ బాధ్యులు సమకూర్చిన నిత్యావసర సరుకులను ఖమ్మం 48వ డివిజన్‌లోని శుభవేళ ఫంక్షన్ హాల్లో బుధవారం పంపిణీ చేశారు. కేఎంసీ మేయర్ నీరజ హాజరై అక్కడి వరద బాధితులకు సరుకులు అందజేశారు.

జేవీఆర్ కళాశాలకు 'అటానమస్'

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 25 : సత్తుపల్లి పట్టణంలోని జేవీఆర్ డిగ్రీ కళాశాలకు కాకతీయ యూనివర్సిటీ నుంచి అటానమస్ హోదా లభించింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.గోపి, సిబ్బందికి సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, కాంగ్రెస్ నాయకుడు దయానంద్ శుభాకాంక్షలు తెలిపారు.

ప్రియదర్శినిలో ఎస్‌పీ బాలు వర్ధంతి

ఖమ్మం రూరల్, సెప్టెంబర్ 25 : మండలంలోని ప్రియదర్శిని మహిళా ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం ప్రముఖ గాయకుడు ఎస్‌పీ బాలసుబ్రహ్మణ్యం వర్ధంతి ఘనంగా జరిగింది. కళాశాల చైర్మన్ కాట్రపల్లి నవీన్‌బాబు, డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ విద్యార్థులతో కలిసి బాలు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ప్రిన్సిపాల్ బీ గోపాల్‌తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

జిల్లాస్థాయి క్రీడలకు మర్లపాడు విద్యార్థులు

మధిర రూరల్, సెప్టెంబర్ 25 : మండల పరిధిలోని మర్లపాడు హైస్కూల్ విద్యార్థులు జిల్లాస్థాయి క్రీడలకు ఎంపికయ్యారు. ఇటీవల జరిగిన మధిర జోనల్ స్థాయి వాలీబాల్ పోటీల్లో అత్యుత్తమ ప్రతిభ కనబర్చి జిల్లాస్థాయికి ఎంపికైనట్లు హెచ్ఎం పి.భీమరాజు తెలిపారు. వాలీబాల్ సీనియర్ విభాగంలో దేవరకొండ శివనాగేశ్వరరావు, దేవరకొండ ఉపేందర్, వేల్పుల అఖిల్, సీనియర్ బాలికల విభాగంలో కొండూరి కవిత, జూనియర్ బాలికల విభాగంలో నరెడ్ల లక్ష్మి, తిరుపతిరెడ్డి, కాంసాని నాగచైతన్య, నెల్లూరు ఆశ్రిత జిల్లాస్థాయికి ఎంపికయ్యారు. విద్యార్థులను పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది అభినందించారు.

టీపీటీఎఫ్ మండల కమిటీ ఎన్నిక

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 25 : టీపీటీఎఫ్ మండల కమిటీని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కే.భూషణ్‌రావు, ప్రధాన కార్యదర్శిగా సీతారామయ్య, ఉపాధ్యక్షులుగా రేణుక, సూర్యనారాయణ, సహాయ కార్యదర్శులుగా శంకర్, కరీముల్లా, సత్యవతి, ఆడిట్ కమిటీ కన్వీనర్‌గా కరుణ కృపావతిని ఎన్నుకున్నారు.

జమలాపురం ఆలయ హుండీ లెక్కింపు

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 25 : తెలంగాణ తిరుపతి జమలాపురంలో భక్తులు సమర్పించిన కానుకల హుండీల లెక్కింపును బుధవారం నిర్వహించారు. మొత్తం 91రోజులకు రూ.29,51,477 ఆదాయం వచ్చినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి కే.జగన్మోహన్‌రావు తెలిపారు. లెక్కింపును ఖమ్మం దేవాదాయ సహాయ కమిషనర్ ఎం.వీరాస్వామి పర్యవేక్షించారు.

గోడపత్రిక ఆవిష్కరణ

ఎర్రుపాలెం, సెప్టెంబర్ 25 : జమలాపురం ఆలయంలో ప్రతి ఏడాది వైభవంగా నిర్వహించే శ్రీదేవీ నవరాత్రి ఉత్సవాల కరపత్రాలు, గోడపత్రికను బుధవారం ఆవిష్కరించారు. అక్టోబర్ 3 నుంచి 12వ తేదీ వరకు ఉత్సవాలు నిర్వహించనున్నారు. కార్యక్రమంలో ఖమ్మం దేవాదాయశాఖ సహాయ కమిషనర్ ఎం.వీరస్వామి, ఆలయ కార్యనిర్వహణ అధికారి కొత్తూరు జగన్మోహన్‌రావు, వ్యవస్థాపక ధర్మకర్త ఉప్పల శ్రీరామచంద్రమూర్తి, అర్చకులు పాల్గొన్నారు.

దివ్యాంగులకు బస్‌పాస్ మేళా

పెనుబల్లి, సెప్టెంబర్ 25 : మండలంలోని వీఎం బంజర శ్రీరాజసాయి మందిరంలో ఈ నెల 26వ తేదీ గురువారం 50శాతం రాయితీతో కూడిన బస్‌పాసులను దివ్యాంగులకు ఉచితంగా అందించనున్నట్లు సత్తుపల్లి డిపో మేనేజర్ యు.రాజ్యలక్ష్మి తెలిపారు. మందిర నిర్వాహకుడు జన్నారెడ్డి ఆర్థిక సాయంతో బస్‌పాస్‌లను అందించనున్నట్లు పేర్కొన్నారు. దివ్యాంగులు ఈ పాస్‌లతో పల్లెవెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్ బస్సుల్లో 50శాతం రాయితీతో ప్రయాణించవచ్చని సూచించారు.

నియామక పత్రాలను వెంటనే అందించాలి

వేంసూరు, సెప్టెంబర్ 25 : వీఆర్ఏలకు కారుణ్య నియామక పత్రాలను వెంటనే అందించాలని కోరుతూ బుధవారం తహసీల్దార్ బాబ్జిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలో 3,797 మంది 61 సంవత్సరాలు పైబడిన వీఆర్ఏ వారసులకు నియామక ఉత్తర్వులు ఇవ్వాల్సి ఉందని, వారి కుటుంబాల ఆర్థిక పరిస్థితి అగమ్యగోచరంగా మారిందన్నారు. మానవీయ కోణంలో ఆలోచించి నియామక ఉత్తర్వులు అందించాలని కోరారు.

అనారోగ్య బాధితుడికి పరామర్శ

బోనకల్లు, సెప్టెంబర్ 25 : మండలంలోని ముష్టికుంట్ల గ్రామానికి చెందిన బీఆర్ఎస్ నాయకుడు చెల్లి ప్రసాద్ కుమారుడు సునీల్‌కుమార్ బ్రెయిన్‌స్ట్రోక్‌తో అనారోగ్యానికి గురయ్యాడు. విషయం తెలుసుకున్న జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమల్‌రాజు బుధవారం సునీల్‌కుమార్‌ను పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ జడ్పీటీసీ బానోత్ కొండ, తన్నీరు రవికుమార్, చల్లి ప్రసాద్ ఉన్నారు.

రైలు కింద పడి వ్యక్తి మృతి

చింతకాని, సెప్టెంబర్ 25 : గుర్తు తెలియని వ్యక్తి రైలు కింద పడి మృతిచెందిన ఘటన పందిళ్ళపల్లి-చింతకాని రైల్వేస్టేషన్ల మధ్య మంగళవారం చోటుచేసుకుంది. రైల్వే పోలీసుల వివరాల ప్రకారం.. సుమారు 40 సంవత్సరాలు కలిగిన గుర్తు తెలియని వ్యక్తి విజయవాడ వైపు వెళ్లే రైలు కింద పడి ఉండొచ్చని రైల్వే హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాసరావు తెలిపారు. మృతదేహాన్ని ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించామని, ఆనవాళ్ళు గుర్తించిన వారు 9848114202, 8712568499 ఫోన్‌నంబర్లలో సంప్రదించాలని కోరారు.

వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 25 : సత్తుపల్లి పట్టణ పరిధిలోని ఎన్టీఆర్‌కాలనీకు చెందిన వ్యక్తి బాలిక పట్ల అసభ్యంగా ప్రవర్తించడంతో సత్తుపల్లి పోలీసులు బుధవారం పోక్సో కేసు నమోదు చేశారు. పట్టణ పరిధిలోని షేక్ పాషామియా తన కూతురు వరుసయ్యే బాలిక పట్ల అసభ్యకరంగా ప్రవర్తించాడంటూ బాలిక కుటుంబ సభ్యులు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి కోర్టులో హాజరుపర్చగా నిందితుడికి 14రోజులపాటు రిమాండ్ విధిచింది.

వ్యక్తిపై కేసు నమోదు

మధిర, సెప్టెంబర్ 25 : మహిళతో గొడవపడిన వ్యక్తిపై కేసు నమోదైనట్లు మధిర పట్టణ ఎస్సై ఎన్.సంధ్య బుధవారం తెలిపారు. మధిరలోని లడకబజార్‌లో నివాసం ఉంటున్న వెంకటరత్నం అనే మహిళను అదే ప్రాంతంలో నివాసముంటున్న భద్రాచలం ఆర్టీసీ డిపోలో డ్రైవర్‌గా పని చేస్తున్న గోస అప్పారావు ఘర్షణ పడ్డాడు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

గురుకులాల్లో సమస్యలు పరిష్కరించాలి

మధిర, సెప్టెంబర్ 25 : గురుకుల విద్యాలయాల్లో సమస్యలను పరిష్కరించాలని టీఎస్ యూటీఎఫ్ ఖమ్మం జిల్లా కార్యదర్శి షేక్ నాగుర్‌వలీ అన్నారు. బుధవారం మంధిర ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయ ఇన్‌చార్జి మహేష్‌కు ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్, గురుకుల జేఏసీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందించారు. ఈ నెల 28న హైదరాబాద్‌లో మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఇబ్రహీం, మల్ల రాజు, రమేష్, ఎండీ రఫీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లంకాసాగర్ పీహెచ్‌సీ సందర్శన

పెనుబల్లి, సెప్టెంబర్ 25 : మండలంలోని లంకాసాగర్ పీహెచ్‌సీని జిల్లా ఇమ్యూనైజేషన్ అధికారి చంచునాయక్ బుధవారం సందర్శించారు. మెడికల్ క్యాంపు నిర్వహించి పిల్లలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. రోగుల ఓపీ, యూఐపీ రిజిస్టర్, ఐఎల్ఆర్ తనిఖీ చేశారు. డాక్టర్ కిరణ్ కుమార్, సీహెచ్‌వో పోలమ్మ, పీహెచ్ఎన్ ఏసీడీపీవో మోహరున్నిసాబేగం, సుగుణాదేవి పాల్గొన్నారు.

కేజీబీవీలో ప్రత్యేకాధికారి తనిఖీ

వంటకాలను తనిఖీ చేస్తున్న పుల్లారావు

తిరుమలాయపాలెం, సెప్టెంబర్ 25 : తిరుమలాయపాలెం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో బుధవారం మండల ప్రత్యేకాధికారి పుల్లారావు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. విద్యార్థులకు వండిన వంటకాలను పరిశీలించారు. విద్యాలయంలో పరిశుభ్రతను పాటించాలని సూచించారు. ఎంపీడీవో శిలార్, ఏవో సీతరామరెడ్డి పాల్గొన్నారు.

కూసుమంచిలో భారీ వర్షం

మత్తడి పోస్తున్న గంగదేవి చెరువు

కూసుమంచి, సెప్టెంబర్ 25 : కూసుమంచి మండలంలో మంగళవారం రాత్రి భారీ వర్షం కురిసింది. వర్షాల కోసం ఎదురుచూస్తున్న రైతులకు ఈ వాన ఊరటనిచ్చింది. పాలేరు పరిధిలోని హట్యాతండా వద్ద సాగర్ కాలువకు పడిన గండితో పొలాలు ఎండి పోవడంతో ఆవేదన చెందుతున్న రైతులు వర్షం రాకతో సంతోషం వ్యక్తం చేస్తున్నారు. కూసుమంచి, జీళ్లచెర్వు, గట్టుసింగారం, కిష్టాపురం, పోచారం, జుర్ఖుల్‌రావుపేట, పెరికసింగారం, శనగకుంట, తురకగూడెం, మునిగేపల్లి, నేలపట్ల, అగ్రహారం గ్రామాల్లోని చెరువులు మత్తడి పోస్తున్నాయి.

జిల్లాస్థాయి క్రీడాపోటీలకు ఎంపిక

మధిర, సెప్టెంబర్ 25 : పట్టణంలోని టీవీఎం ప్రభుత్వ పాఠశాలలో బుధవారం జోనల్‌స్థాయి క్రీడల పోటీలను నిర్వహించారు. సీనియర్, జూనియర్ కబడ్డీ విభాగాల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన జిల్లాస్థాయి పోటీలకు క్రీడాకారులు 27న ఖమ్మంలో జరిగే జిల్లాస్థాయి పోటీలకు వెళ్లనున్నట్లు మండల విద్యాశాఖ అధికారి వై.ప్రభాకర్ తెలిపారు.

హోరాహోరీగా లారీ అసోసియేషన్ ఎన్నికలు

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 25 : సత్తుపల్లి లారీ అసోసియేషన్ ఎన్నికలు హోరాహోరీగా జరుగుతున్నాయి. ప్రధానంగా రెండువర్గాల మధ్య ఎన్నికలు జరుగుతున్నాయి. 1991 సంవత్సరంలో సత్తుపల్లి లారీ అసోసియేషన్ ఏర్పడింది. ఆనాటి నుంచి ప్రతి రెండు సంవత్సరాలకు ఒకసారి అధ్యక్షుడితోపాటు, కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకుంటూ వస్తున్నారు. ఈ నెల 29 నుంచి ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎన్నికలు జరగనున్నాయి. ఎన్నిక పూర్తి అయిన అనంతరం అదేరోజు రాత్రి ఓట్ల లెక్కింపు పూర్తి చేయనున్నారు. సత్తుపల్లి పట్టణంలోని న్యాయవాదుల సమక్షంలో ఎన్నికలు జరగనున్నాయి.

మిస్ట్‌లో సెమినార్

సత్తుపల్లిటౌన్, సెప్టెంబర్ 25 : స్థానిక మదర్‌థెరిస్సా అటానమస్ ఇంజినీరింగ్ కళాశాలలో బుధవారం మిస్ట్ యాంటీ ర్యాగింగ్, యాంటీ డ్రగ్స్ కమిటీ ఆధ్వర్యంలో బీటెక్ విద్యార్థులకు సక్సెస్ వర్సెస్ వెల్‌నెస్‌పై బుధవారం సెమినార్ నిర్వహించారు. సీనియర్ డాక్టర్ జీ.అశోక్‌కుమార్, సీనియర్ అడ్వకేట్ పిన్నం జానకీరామయ్య మాట్లాడుతూ డ్రగ్స్, పాన్‌మాసాలు, సిగరేట్లకు దూరంగా ఉండి భవిష్యత్‌కు బాటలు వేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చలసాని హరిక